క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి

తిరుమలాయపాలెం: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మందడి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యాన తిరుమలాయపాలెంలో చేపట్టిన దీక్షకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉండేటి ధర్మరాజు, సాల్మన్‌రాజు, అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

కూసుమంచి: జీళ్లచెరువులోని జెడ్పీ హై స్కూల్‌లో శుక్రవారం మండల స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికలు జరిగాయి. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ కొండా సత్యం ప్రారంభించాక.. ప్రతిభ చూపిన విద్యార్థులను జోనల్ స్థాయి పోటీలకు ఎంపికచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బీవీ రామాచారి, హెచ్‌ఎం తుమ్మా శ్రీనివాసరావు, ఎస్‌ఎంసీ చైర్మన్ వీరభద్రం, చేగొమ్మ హెచ్‌ఎం రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఆర్‌ఐలను నియమించాలి

కామేపల్లి: కామేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐలను వెంటనే నియమించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్‌ఐలు లేకపోవడంతో సర్టిఫికెట్ల కోసం రైతులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నందున ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆవు దూడల్లో ముద్దచర్మపు వ్యాధి..

కూసుమంచి: మండలంలోని పలు గ్రామాల్లో ఆవు దూడల చర్మంపై దద్దుర్లతో చర్మవ్యాధి రావడంతో అవి నీరసించిపోతున్నాయని పశుపోషకులు ఆందోళన చెందుతున్నారు. కాగా, ముద్ద చర్మపు వ్యాధి (ఎల్‌ఎస్‌బీ)గా పిలిచే ఈ వ్యాధికి చికిత్స అందించి నివారించవచ్చని పశువైద్యాధికారి తెలిపారు. ఇటువంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు.

‘ఎస్‌బీఐటీ’లో వేడుకలు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సర విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకల సందర్భంగా కళాశాల చైర్మన్ జి.కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, ఏవీవీ శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ అమిత్ బంధాజ్ పాల్గొన్నారు.

మళ్లీ బీఆర్‌ఎస్‌దే గెలుపు..



కూసుమంచి: ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న గోరీలపాడుతండా వాసులు

కూసుమంచి/ఖమ్మంరూరల్: తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడంతో పాటు పాలేరులో తన గెలుపు ఖాయమని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని పెరికసింగారం గ్రామంలో మాజీ సొసైటీ చైర్మన్ బొక్కా నర్సింహారెడ్డి నివాసంలో ఆయన మాట్లాడారు. నిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే వారికే పట్టం కట్టాలని సూచించారు. కూసుమంచిలోని గోరీలపాడుతండాలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి వినియోగించే రాతి శిలలకు పూజలు చేసి విరాళం అందించారు. అలాగే ఖమ్మంరూరల్ మండలంలోని పోలేపల్లిలో మైసమ్మతల్లి ఆలయం, చర్చి నిర్మాణానికి, గుదిమళ్లలో మసీదు, పోలిశెట్టిగూడెంలో రామాలయం, ఎంవెంకటాయపాలెంలో పెద్దమ్మతల్లి ఆలయం, బారుగూడెంలో కంఠమహేశ్వరస్వామి ఆలయాలకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్‌నాయక్, బెల్లం ఉమా, జెడ్పీటీసీ ఎ.వరప్రసాద్, ఆత్మా కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు వాసంశెట్టి వెంకన్న, బానోత్ సరస్వతీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వీరయ్య, మాజీ అధ్యక్షుడు పరుశురాం, మహిళా అధ్యక్షురాలు అలివేలమ్మ పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం



మాట్లాడుతున్న పువ్వాళ్ల దుర్గాప్రసాద్

ఖమ్మంవన్‌టౌన్: గత పదేళ్లుగా ఇస్తున్న హామీలను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోసపూరిత హామీలతో రెండు పర్యాయాలు గద్దెనెక్కి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. జిల్లా సమస్యలను పట్టించుకోకుండా పర్యటనకు వస్తున్న మంత్రి కేటీఆర్‌ను అడ్డుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులునాయక్, నాగండ్ల దీపక్‌చౌదరి, పల్లెబోయిన భారతిచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి

ఖమ్మంమయూరిసెంటర్: పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో జిల్లా అధ్యక్షుడు గోపీచంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.పెండింగ్ బకాయిలను చెల్లించాలని, ఓల్డ్ స్పెషల్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు నెల్లూరి వీరబాబు, నాగేశ్వరరావు, రవికుమార్, కుటుంబరావు, గణపతి, స్వామి, మధుసూదన్‌రావు, పాల్గొన్నారు.

ఆశావర్కర్ల దీక్షకు మద్దతు

ఖమ్మంరూరల్: ఆశావర్కర్లు చేపట్టిన నిరవధిక దీక్షకు గిరిజన సమాఖ్య నాయకులు శుక్రవారం మద్దతు ప్రకటించి ధర్నా చేశారు.ఈసందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు డి.బద్యినాయక్, దేవానాయక్, ఎం.చందా, బాలాజీ బాషా పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం..

కామేపల్లి: అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డీసీసీబీ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకుడు మేకల మల్లిబాబుయాదవ్ అన్నారు. కొత్తలింగాల క్రాస్ రోడ్డులో కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు శుక్రవారం సంఘీభావం తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్. ఫత్తేమహమ్మద్, సీపీఎం జిల్లా నాయకుడు దుగ్గి కృష్ణ, ప్రాజెక్టు కార్యదర్శి దుగ్గి పాపారాణి, నాగమణి, విజయకుమారి, ఆదిలక్ష్మి, భూక్యా నాగేంద్రబాబు, రవీందర్, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సన్మానం..

ఖమ్మంమయూరిసెంటర్: ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యుడిగా ఎన్నికైన ఆ సంఘ నాయకుడు, కార్పొరేటర్ బీ.జీ.క్లెమెంట్‌ను సంఘ నాయకులు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, రామాంజనేయులు మాట్లాడుతూ.. ఐదు కోట్ల మంది సభ్యులున్న సమితిలో ఖమ్మం జిల్లాకు చోటు దక్కడం గర్వకారణమన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.జాకీరుద్దీన్, జిల్లా నాయకుడు రావుల శ్రీనివాస్, నాకేరాకంటి కృష్ణ, షేక్.రఫీ, పి.నరసింహారావు, షేక్.కరీం, షేక్.అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తత అవసరం

కామేపల్లి: పంట తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం అర్బన్ డివిజన్ వ్యవసాయ సంచాలకుడు అజ్మీర శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోవింద్రాల, కొమ్మినేపల్లి గ్రామల్లో వ్యవసాయశాఖ అధికారులు, వైరా కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు వరి, పత్తి, మిరప పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి, శాస్త్రవేత్తలు రవికుమార్, చైతన్య, రిలయన్స్ ఫౌండేషన్ అధికారులు వారాహాలు, వెంకటేశ్వర్లు, ఏఈఓ జగదీశ్, మున్ని, రైతులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

తిరుమలాయపాలెం: ఎన్నికలసమయాన ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమలాయపాలెంలోని గజ్జల వెంకటయ్య భవనంలో పులకాని వెంకటనర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుల్లూరి నాగేశ్వరరావు, సురేష్, వెంకటనర్సయ్య, నిర్మల్‌రావు, నాగేశ్వరరావు, వెంకన్న పాల్గొన్నారు.

వ్యాయామంతో గుండె పదిలం

ఖమ్మం స్పోర్ట్స్/ఖమ్మంవైద్యవిభాగం: నిత్య వ్యాయామంతో గుండె పది కాలలపాటు పదిలంగా ఉంటుందని గుండె వైద్య నిపుణుడు పేర్ల హర్ష తేజ అన్నారు. శుక్రవారం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.అలాగే నగరంలోని లకారం ట్యాంక్‌బండ్‌పై ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు, ఆర్‌ఎంఓ బి. శ్రీనివాసరావులు ర్యాలీ తీశారు. అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్, కొండమీది వెంకట్, రాకం శ్యామ్‌బాబు, వైద్యులు ఆదిశంకర్‌రావు, శోభదేవి, సీతారామ్‌తో పాటు దామోదర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వినతి..

ఖమ్మంవ్యవసాయం: వ్యవసాయ మార్కెట్‌లో రైతుల పంటలను తూకం వేసే దడవాయిలను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ.. శుక్రవారం జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అలీంకు జిల్లా సంఘ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. వినతి అందించిన వారిలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ దడవాయి సంఘం అధ్యక్షుడు మోటె కుమార్, సీహెచ్.సైదులు, ఎ.నాగేశ్వరరావు, పి.రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలు వినియోగించుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ నీరజ

ఖమ్మంగాంధీచౌక్: తపాలా శాఖ అందిస్తున్న సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగాం(డీసీడీపీ)లో భాగంగా శుక్రవారం ఖమ్మం ప్రధాన తపాలా కార్యాలయంలో పోస్టు మాస్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. చిన్న మొత్తాల పొదుపులో డబ్బును తపాలా కార్యాలయంలో దాచుకోవటం వలన అత్యవసర సమయంలో ఉపయోగపడతాయన్నారు. ఈ మేరకు రూ.399లకే రూ.10 లక్షల యాక్సిడెంట్ బెనిఫిట్ పథకాన్ని ఖమ్మం మున్సిపాలిటీలో పనిచేసే వారికి వర్తించేలా చర్యలు తీసుకుంటామని మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, తపాలా శాఖ పబ్లిక్ రిలేషన్ అధికారి పమ్మి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు ‘బ్లూమింగ్ మైండ్స్’ విద్యార్థులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని బ్లూమింగ్‌మైండ్స్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ అశోక్‌రెడ్డి తెలిపారు. నార్త్ జోన్ స్థాయి ఖోఖో పోటీలకు మహి, పల్లవి, రోహిత్, గిరిధర్ రెడ్డి, వాలీబాల్ పోటీలకు శాంతికేతన్, సాయిశరణ్, రేవంత్ ఎంపికై ఖమ్మం జోన్ తరఫున ఆడనుండగా.. శుక్రవారం కాలేజీలో కరస్పాండెంట్‌తో పాటు, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్‌లు విద్యార్థులను అభినందించారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం

తిరుమలాయపాలెం: నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు యువత సిద్ధం కావాలని డీవైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దిండు మంగపతి పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుమలాయపాలెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మెగా డీఎస్సీ, గ్రూప్–1, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆరోపించారు. నిరుద్యోగ సమస్యలు పరిష్కరించకుండా ఖమ్మం జిల్లాకు వస్తున్న మంత్రి కేటీఆర్‌ను అడ్డుకునేందుకు యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దాసరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలు అందించాలి

నేలకొండపల్లి: రుణమాఫీ పొందిన రైతులకు వెంటనే కొత్త రుణాలు అందించాలని కూసుమంచి ఏడీఏ ఎస్.విజయచంద్ర కోరారు. శుక్రవారం మండలంలోని బ్యాంకులు, సొసైటీ సీఈఓ, డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్‌లతో రుణాల విషయంపై చర్చించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రుణమాఫీ కానీ రైతులకు త్వరగా మాఫీ అయ్యేలా చూడాలని తెలిపారు. రైతులకు రుణాలు ఇప్పించేందుకు వ్యవసాయ శాఖ కృషి చేస్తుందని, అదనుగా రుణాలపై అవగాహన కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.అరుణకుమారి, వ్యవసాయ విస్తీర్ణాధికారులు దుర్గాభవానీ, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

చేపపిల్లల పంపిణీ

రఘునాథపాలెం: మండలంలోని 22 చెరువులకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుగా చేప పిల్లలను ఎంపీడీఓ రామకృష్ణ, మత్స్యశాఖ అధికారులు సమక్షంలో లెక్కపెట్టి మరీ ఆయా చెరువు సొసైటీ సభ్యులకు పంపిణీ చేశారు. మొత్తం 29 చెరువులకు 6.95 లక్షల చేప పిల్లలు రావాల్సి ఉండగా.. 4.09 లక్షల చేప పిల్లలు వచ్చినట్లు తెలిపారు. ఎంపీపీ భూక్యా గౌరి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. సూపరింటిండెంట్ జానిమియా, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలోని ప్రభుత్వ శాంతినగర్ హైస్కూల్, ఏఎస్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థులు (1975–85 బ్యాచ్) ఆధ్వర్యాన రేపు(ఆదివారం) నగరంలోని గొరిల్లా పార్కులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ గౌరవ అధ్యక్షుడు కర్నాటి కృష్ణ, అధ్యక్షుడు భోగాగిరి, ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.తౌఫిక్ కోరారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమ్మేళనానికి మంత్రి అజయ్‌కుమార్‌తో పాటు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర, ఎమ్మెల్సీ మధు తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సలహాదారులు బస్కినాయక్, పిల్లి విజయపాల్, ఉమ్మనేని రాంబాబు, జయరాజ్, అబ్దుల్ ఖలిక్, భవాని, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నివాళి..



రఘునాథపాలెం: నివాళులర్పిస్తున్న జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్

హరితవిప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మృతికి శుక్రవారం పలువురు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా స్వామినాథన్ చిత్రపటాలను పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన వ్యవసాయరంగానికి అందించిన సేవలను కొనియాడారు.

– ఖమ్మం మామిళ్లగూడెం/రఘునాథపాలెం



